

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం I 21 I ఏప్రిల్ I 2023 I పేజీలు : 8


## పల్లెప్రకృతివనం, నర్సరీలను పరిశీలించిన జడ్పీసీఈవో

**నాగారం, ఏప్రిల్20(మనం న్యూస్):** నాగారం మండల కేంద్రంతో పాటు ఫణిగిరి, నాగారంబంగ్లా గ్రామాల్లోని పల్లెపకృతి వనం, పీపీవీ, నర్సరీలను సూర్యాపేట జడ్పీ సీఈవో సురేష్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని కోరారు. వేసవి కాలంలో నర్సరీలకు షేడ్ నెట్లు ఏర్పాటు చేసి నీటిని ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో జి. శోభారాణి, సర్పంచ్ గట్టు నర్సింహారావు, ఏపీవో రవి, ఈసీ ముక్కంటి, టీఏ రామ్‌నరేష్, సురేష్, పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్ , జిందగిరి, శోభన్ పాల్గొన్నారు.



## ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న లబ్ధిని నెరవేర్చాలి

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**భువనగిరి, ఏప్రిల్ 20 (మనం న్యూస్):**
మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్ లోడ్ చేసుకోవాలని, ప్రభుత్వం రైతులకు అందించే లబ్దిని నెరవేర్చాలని జిల్లా కలెక్టరు పమేలా సత్పథి మిల్లర్ల ప్రతినిధులకు సూచించారు.గురువారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మిల్లర్లు ధాన్యం అన్ లోడ్ చేసుకునే అంశాలపై మిల్లర్లతో ఆమె సమీక్షించారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లుకు వచ్చిన ధాన్యం లారీలను వెంట వెంటనే అన్లోడ్ అయ్యేలా చూడాలని, అందుకు అవసరమైన చోట హమాలీలను ఎక్కువ సంఖ్యలో నియమించుకోవాలని, ధాన్యం అన్లోడు కాగానే సంబంధిత ట్రక్ చిట్స్ ఒపిఎంఎస్ లో అప్లోడ్ చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో డబ్బులు వారి ఖాతాలలో జమ అయ్యేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ధృవీకరించిన ధాన్యం క్వాలిటీని పరిగణలోనికి తీసుకోవాలని, స్టాక్ ప్రకారం ప్రణాళికతో గోదాములలో అన్లోడ్ చేపట్టాలని, క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకొని ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న లబ్దిని నెరవేర్చాలని తెలిపారు. ధాన్యం దిగుమతి కొరకు క్లోజ్డ్ ప్లేస్ గోదామ్ ముందస్తుగా అనుమతి తీసుకోవాలని, అదే విధంగా ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ యాసంగి 2022–23 కోసం ఏ ఏ మిల్లర్లు పాల్గొంటారో ఆ మిల్లుల వివరాలు మిల్లర్ల అసోసియేషన్ వ్రాత పూర్వకముగా వ్రాసి ఇవ్వాలని, మిల్లర్లు దిగుమతి చేసుకున్న ధాన్యం విషయంలో ఏమైనా అవకతవకలకు పాల్పడితే ఆ మిల్లుపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మిల్లును డిఫాల్ట్ మిల్లుగా పరిగణించి ప్రభుత్వ నిభందనల మేరకు తగిన చర్య తీసుకోబడుతాయని తెలిపారు. ధాన్యం దిగుమతికి మిల్లర్లు పూర్తిగా సహకరించాలని ఆమె కోరారు. గత ఖరీఫ్ 2021–22 లో 100 శాతం, రబీ 2021– 22 లో 97 శాతం కస్టమ్ మిల్లింగ్ రైస్ సిఎంఆర్ సాధించి రాష్ట్రంలో జిల్లాను రెండవ స్థానంలో నిలిపినందుకు మిల్లర్లను, అధికారులను ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు అభినందించారు.మిల్లర్లతో జరిగిన సమావేశంలో జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టరు డి .శ్రీనివాసరెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, సివిల్ సప్లయ్ డిఎం గోపీకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా మిల్లర్ల అసోసియేషన్ కార్యదర్శి పసునూరి నాగభూషణం, కోశాధికారి వెంకటేశం, ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్ పట్టణాన్ని గ్రీన్‌సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**– మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి – మొక్కలకు ట్రీ గార్డ్స్ ఏర్పాటు**

**హుజూర్‌నగర్,ఏప్రిల్20 (మనంన్యూస్):**
పట్టణంలోని ప్రధాన రహదారికి మధ్యలో వేసిన మొక్కలను పశువులు తినకుండా రక్షణగా ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేసే కార్యక్రమం గురువారం మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... హుజూర్‌నగర్ పట్టణాన్ని గ్రీన్ సిటిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రోడ్డు డివైడర్ మధ్యలో, పూట్‌పాత్‌ల పై ఏర్పాటు చేసిన మొక్కల రక్షణకు ట్రీగార్డ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేసవికాలంలో మొక్కలు చనిపోకుండా ఉదయం, సాయంత్రం ట్యాంకర్ల ద్వారా నీరు పోయాలని సిబ్బందిని ఆదేశించారు. హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకుంటామని ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ రాజశేఖర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శరత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మన ఊరు మన బడి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి: కలెక్టర్



**సూర్యాపేట, ఏప్రిల్ 20 (మనం ప్రతినిధి):** మన ఊరు మన బడి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యలయంలో పనుల ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... పథకంలో భాగంగా మొదటి ఫేజ్‌లో గుర్తించబడిన 329 పాఠశాలలో మౌళిక వసతుల కల్పన, టాయిలెట్స్, ప్రహరీ గోడలు, వంటగదులు వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో చింతలపాలెం, గరిడేపల్లి, హుజుర్‌నగర్, మేళ్ల చెరువు, చిలుకూర్, తిరుమలగిరి మండలాల్లో మనఊరు మనబడి పథకంలో చేపట్టిన పనులు మందకొడిగా జరుగుతున్నాయని, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఎంఈఓలను పనులకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మే 20 నాటికి అన్ని పనులను పూర్తిచేసి, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్, ఎస్ మోహన్‌రావు, విద్యాధికారి ఆశోక్, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాస్, టిఎస్ఈడబ్ల్యూఐడిసి ఇంజనీరింగ్ ఈఈ రాంచందర్, డిఈ రమేష్, ఎంఈఓలు, సిబ్బంది పాల్గోన్నారు.

**నర్సరీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలో పెంచుతున్న నర్సరీలను గురువారం జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో 60 శాతం జర్మినేషన్, విత్తన ఉత్పత్తి లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్ గ్రామ సెక్రటరీ నర్సింగరావుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా నర్సరీలో ఉన్న మొక్కలకు నీళ్లు పోయకపోవడం, నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించిన ఫిల్డ్ అసిస్టెంట్ పై యాదయ్య పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా డిపిఓ యాదయ్యను ఆదేశించారు. నర్సరీ మొక్కల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించి పరిసర ప్రాంతంలో ఉన్న మొక్కలకు నీళ్లు పెట్టకపోవడంపై కార్యదర్శికి షోకాజ్ నోటీస్ ఇవ్వాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. స్పెషల్ ఆఫీసర్లు నిరంతరం అభివృద్ధి పనులను పర్యవేక్షి ంచి, నివేధికను అందజేయాలని తెలిపారు. దీంతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చి రైతులు తెచ్చిన ధాన్యాన్ని, తేమ శాతాన్ని పరిశీలించారు. నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకు వచ్చేవిధంగా రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ట్యాబ్‌లో ఏంట్రీ చేశారా లేదా అనేది అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ కొరకు మండల, డివిజన్, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ యాదయ్య, తహసిల్ధార్ వెంకన్న, ఎఓ జానీమియా, పిఏసిఎస్ సెక్రటరీ వాసు, సిబ్బంది పాల్గోన్నారు.

## నర్సరీని పరిశీలించిన అధనపు కలెక్టర్

**పెన్ పహడ్, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** మండల పరిధిలోని గాజుల మొల్కాపురం గ్రామంలోని నర్సరీని జిల్లా అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నర్సరీ బెడ్లలో వేసిన గింజలు మొలకెత్తకపోవడంతో సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 8 నర్సరీ బెడ్లను క్షుణ్ణంగా పరిశీలించి బెడ్లలో చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తగా గింజలు నాటి, మొక్కలు పెరిగే విధంగా చూడాలని అన్నారు. హరిత హారం లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాణాల శ్రీనివాస్, ఎంపిఓ నరేష్, ఎపిఓ రవి, సర్పంచ్ ధనమ్మ తదితరులు పాల్గోన్నారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన వైద్యాధికారి**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్య, వైద్యాధికారి డాక్టర్ కోటాచలం గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని తెలిపారు. పరీక్షల కొరకు వచ్చే వారికి మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సొంత నిధులతో 100 మందికి భోజన వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు. వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గర్భిణి స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను పంపిణి కొరకు ప్రత్యేక గదిని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నార. అదేవిధంగా మిటీంగ్ హాల్‌ను మంజూరు చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమ్మాది బిక్షం, డాక్టర్ చంద్రశేఖర్, శ్రీనివాస్ రాజు, ధమరావతి తదితరులు పాల్గోన్నారు.



మనం



## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడుగా పాండు గౌడ్



**వలిగొండ, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** మండల పరిధిలోని టేకుల సోమరం గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల కార్యనిర్వాహక సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా నారగోని పాండు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎలిమినేటి కొండల్ రెడ్డి, చేగురి యాదయ్య, ఉపాధ్యక్షులుగా జక్కమోహన్ రెడ్డి, కల్యూరి లక్ష్మయ్య, పాక వెంకటేష్, నారగోని వెంకటేష్, సంతోష్, చేకూరి స్వామి, ప్రధాన కార్యదర్శులుగా మల్లేష్ సైదులు కోశాధికారులుగా తులసి మొక్క గోవర్ధన్ ,కార్యదర్శులుగా మాదరాజు ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎండి వలి భాష, ఉపాధ్యక్షులుగా చేగురి బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి వినయ్, కార్యదర్శులుగా చేగురి కిషోర్ కుమార్ లను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కందాల రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ వంగాల అశోక్ గౌడ్, టీపీసీసీ కార్యదర్శి కసుభ శ్రీనివాసరావు, మాజి ఎంపిటిసి రేఖల ప్రభాకర్ ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ముస్లింల కు ఇఫ్తార్ విందు



**మోత్కూర్, ఏప్రిల్ 20(మనం న్యూస్) :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో గురువారం అంగడి బజారు మసీదులో ప్రభుత్వ ఆధ్వర్యంలో రంజాన్ ను పురస్కరించుకుని ముస్లింల కు ఇఫ్తారు విందు ఇచ్చారు ఈ సందర్భంగా రంజాన్ ను ముస్లింలు సంతోషంగా జరుపుకోవలన్నారు ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ షేక్ అహ్మద్,రెడ్ క్రాస్ జిల్లా చేర్మెన్ డా జి లక్ష్మీ నరసింహ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ తీపిరెడ్డి మేఘరెడ్డి, మున్సిపల్ వైస్ చేర్మెన్ వెంకటయ్య, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, కూరేళ్ల కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు

## కేర్చిపల్లి లో ముస్లిం సోదరులకు దుస్తుల పంపిణీ



**వలిగొండ, ఏప్రిల్ 20 (మనం న్యూస్ ):** మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామంలో సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు తెలంగాణ ప్రభుత్వం రంజాన్ కిట్లను దుస్తులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ కందాడి అమృత, దయ్యాల వెంకటేష్ దయ్యాల రాము, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉపాధ్యక్షులు సత్తిరెడ్డి, మద్దెల వెంకటేష్, నాయకులు కళ్లెం సత్తిరెడ్డి, శీను, ఐలయ్య, సత్య, రాములు, జంగయ్య, అంజమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొండేటి మల్లయ్య ఆధ్వర్యం లో ఇఫ్తార్ విందు

**నకిరేకల్, ఏప్రిల్ 20,(మనం న్యూస్):** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో పెద్ద మసీదు నూర్ మరియు ఆయేషా మసీదులలో పవిత్ర రంజాన్ మాసం ఉపవాసాలు (రోజా) ఉన్న ముస్లీం సోదరులకు నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి, ముఖ్య అతిధిగా పాల్గొన్న ఇఫ్తార్ విందు కొండేటి మల్లయ్య.ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలికేట్ సుంకరబోయిన నరసింహా యాదవ్ , మాజీ ్కీఇ జటంగి లక్ష్మి వెంకట నరసయ్య , మాజీ ్క లింగాల వెంకన్న , ృఇఇ కార్యదర్శి యాస కరుణాకర్ రెడ్డి , మాజీ సర్పంచ్ షేక్ లతీఫ్ , బొప్పని యాదగిరి , వంటెపాక వెంకన్న , కొండ అంజమ్మ , జ్యోతి మరియు మసీదు కమిటీ , ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.



# 4వ రోజుకు చేరిన హాత్ సే హాత్ జోడో యాత్ర

### యాదగిరిగుట్టకు ఇచ్చిన హామీలను మరిచిన ముఖ్య మంత్రి, స్థానిక ఎమ్మెల్యే

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి ఐలయ్య

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 20 (మనం న్యూస్):** యాదగిరిగుట్ట పట్టణానికి ముఖ్యమంత్రి కేసీఆర్ స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, హామీలను నెరవేర్చేంత వరకు ప్రజల పక్షాన ఉంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉదృతం చేస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రశాంత్ నగర్,గణేష్ నగర్ లో నాలుగవ రోజు హాత్ సే హాత్ జోడోయాత్ర కు విశేష స్పందన లభించింది.సాయంత్రం యాదవ నగర్ల ఈ యాత్ర కొనసాగింది.ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య మాట్లాడుతూ యాదాద్రి పునర్నిర్మాణం హర్షనీయమే అయినా యాదాద్రి లో మౌలిక వసతుల కల్పనలో ముఖ్యమంత్రి అధికారులు విఫలం చెందారని, ముఖ్యమంత్రి కెసిఆర్ యాదాద్రి కి వచ్చినప్పుడల్లా ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే ఏ ఒక్కటి పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు వాపోతున్నారని అన్నారు. ప్రజల వారి సమస్యలు తెలుసుకుని వారికి అండగా ఉంటామని తెలిపారు..యాదగిరిగుట్టలో 390 రోజుల నుండి దీక్ష చేపడుతున్న ఆటో కార్మికుల వద్దకు వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు.ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత,సీఎం కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆటో కార్మికులను కొండపైకి



అనుమతించాలని దీక్షలో కూర్చుని డిమాండ్ చేశారు.దీనితోపాటు యాదగిరిగుట్ట అభివృద్ధిలో భాగంగా రోడ్లు వెడల్పు చేయడంతో లోటస్ టెంపుల్ పరిసర ప్రాంతల్లో ఉన్న కాలనీలు పూర్తిగా దయనీయంగా మారాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఈ కాలనీ వాసులకు సరైన మార్గాన్ని చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ముచ్చెర్ల మల్లేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బంధారపు బిక్షపతి గౌడ్, సుడుగు జీవన్ రెడ్డి ముక్కెర్ల వెంకటేష్ యాదవ్, గుండు నరసింహ గౌడ్, గుండ్లపల్లి కరణ్ గౌడ్, గుండ్లపల్లి నరసింహ గౌడ్, బొజ్జ సాంబేష్, భట్ రాజ్ సతీష్, గుడ్ల నరేష్ ఈ హాత్ సే హాత్ జూడో యాత్రలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యాదాద్రి హుండీ ఆదాయం 1,86,38,644

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 20(మనం న్యూస్) :** శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి 20 రోజుల హుండీ ఆదాయం వచ్చిందని రూ:-1,86,38,644=00 (అక్షరాల ఒక కోటి ఎనభై ఆరు లక్షల ముప్పై ఎనిమిది వేల ఆరు వందల నలభై నాలుగు రూపాయలు ) వచ్చాయని,మిశ్రమ బంగారము 0-241-000 (రెండు వందల నలభై ఒక్క గ్రాములు మాత్రమే)మిశ్రమవెండి 04-650-000(నాలుగు కేజీల ఆరు వందల యాభై గ్రాములు మాత్రమే) భక్తులు కానుకగా హుండీలలో వేయడం జరిగింది. విదేశీ రూపాయలు, అమెరికా - 595డాలర్లు, యూఏఈ - 665దిరామ్స్, ఆస్ట్రేలియా -305 డాలర్స్, కెనడా -20 డాలర్స్, క్వార్టర్ -22 రియాల్స్, నేపాల్ -145 రూపాయలు, న్యూజిలాండ్ -20డాలర్స్, సింగపూర్ -30 డాలర్స్, కువైట్ -1/4 దీనార్, బోట్స్వానా -50 పౌలా, ఈజిప్టు -5 పౌండ్స్, మలేషియా -1



రింగిట్, ఇంగ్లాండ్ -55 పౌండ్స్ శ్రీ స్వామి వారి ఉండి ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి ఎన్ గీతారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వంశపారంపర్య ధర్మకర్త బి నరసింహమూర్తి ఆలయ అధికారులు పాల్గొన్నారు

## మత సంస్కరానికి ప్రతిక ఇఫ్తార్ విందు :నల్లబోతు సిద్దార్థ

**మాడుగుల పల్లి, ఏప్రిల్ 20(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు నాయకులతో కలిసి ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం ముస్లిం సోదరులకు స్వయంగా వడ్డించారు.ఈ సందర్భంగా నల్లబోతు సిద్ధార్థ మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాక ముందు పండుగలకు కానుకలు లేవు,ఇఫ్తార్ విందులు లేవని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక ప్రతి మతాన్ని గౌరవించుకుంటున్నామని. ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసుకోవడం ప్రత్యేక ప్రార్థనలు జరపడం చాలా సంతోషంగా ఉందని.అల్లాహ్ అందరినీ చల్లగా చూడాలని అందరూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలోజడ్పీ కో ఆప్షన్ మోషన్ అలీ, ఎస్సై కైగురి నరేష్ కుమార్, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్



శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, పిఏసిఎస్ చైర్మన్ రాములు గౌడ్ ఆర్ఐ అత్తరలీ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, మసీద్ కమిటీ అధ్యక్షులు జానిమియ, సర్పంచ్ మారుతి వెంకట్ రెడ్డి,ఎంపీటీసీ కనక రెడ్డి,రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## యథేచ్ఛగా అక్రమ ఎర్ర మట్టి రవాణా



**మాడుగులపల్లి: ఏప్రిల్ 20 ( మనం న్యూస్):** మాడుగులపల్లి మండల లో సీతయ్య తండా గ్రామపంచాయతీ పరిధిలో నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న అధికారులు చోద్యం చూస్తున్నారని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. మాడుగులపల్లి లో అక్రమంగా తరలిస్తున్న మట్టిని సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు తీవ్రంగా ధ్వజమెత్తారు. కొంతమంది అధికారుల అండ చూసుకొని అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి అక్రమ రవాణా గూర్చి సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకుండా చోద్యం చూస్తూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు తీవ్రంగా ధ్వజమెత్తారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ రవాణా పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి



**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 20 (మనం న్యూస్ ):** బిజెపి హటావో దేశ్కో బచావో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఆత్మకూరు మండలములో ఇంటింటికి సిపిఐ ప్రచార బైకు జాత రెండో రోజు కార్యక్రమం సందర్భంగా ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణను చేయడం ఆపాలని, ప్రభుత్వ సంస్థలను జాతీయకరణ చేసి ప్రభుత్వమే నడిపించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పని ఎత్తివేయాలని చూస్తుందని దాన్ని ఉపసంహరించుకొని ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీలో పని చేస్తున్న ప్రతికూలికి రోజుకు దినసరి 600 రూపాయలు ఇచ్చి,ఉపాధి హామీలు పనిచేసే కూలీలకు ఒక సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని, అర్హులైన పేదవారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇళ్ల స్థలాలు స్థలాలు, రేషన్ కార్డులు పెన్షన్లు ఇల్లు నిర్మించుకునేందుకు ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, బునాది గాని కాలువను అధికారికంగా పూర్తి చేసి కాల్వకట్టు కింద రైతాంగాన్ని ఆదుకోవాలని, రైతులు పండించే పంటను ఎఫ్సిఐ ద్వారా వెంటనే కొనుగోలు చేసి ఎఫ్ సి ఐ కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్, ఆత్మకూరు మండలం సిపిఐ కార్యదర్శి జల్ది రాములు, సహాయ కార్యదర్శి మరుపాక వేంకటేశా మండల కార్యవర్గ సభ్యులు జక్క దయాకర్ రెడ్డి, సోలిపురం లింగారెడ్డి, గాజుల సిద్ధులు, కలవల నరసయ్య, సుంకర రామచంద్రు, మండల అధ్యక్షుడు బత్తిని నరేష్, మండల నాయకులు భాష బోయిన జన్నయ్య,మరిపెల్లి రాములు, అంబోజు రాములు, మారుపాక మల్లేష్, కాలే మల్లేష్, కంబాలపల్లి కిష్టయ్య, దంతురు ఎల్లయ్య, దుర్గాపతి నర్సయ్య, భాషబోయిన సర్వయ్య, కొమ్ము కిష్టయ్య పాల్గొన్నారు.



## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

**చండూర్ , ఏప్రిల్ 20(మనం న్యూస్) :** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సాదాసీదాగా సర్వసభ్య సమావేశం ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్ అధ్యక్షతననిర్వహించారు. పలు గ్రామాలలో విద్యుత్ స్తంభాలు, వీధిలైట్లు సమస్యలు ఆయా గ్రామాల సర్పంచులు సభ దృష్టికి తీసుకువచ్చారు. చామలపల్లి సర్పంచ్ ఎర్రన్న తమ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు చేపట్టిన బిల్లు వెంటనే చెల్లించాలని సభలో కోరారు. గట్టుపల్ సర్పంచ్ కుమారి రోజాతమ గ్రామంలో ఫార్మా కంపెనీ నిర్మాణ పనులకు నిలిపివేయాలని, రాత్రి సమయంలో పనులు జరుగుతున్నాయని నిర్మాణ పనులను నిలిపివేయాలని తీర్మానం చేయాలని సభలో కోరారు. ఎంపీపీ పల్లె కళ్యాణి, ఎంపీడీవో యాకోబ్ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో నీటి సమస్యలు తలెత్తకుండా గ్రామాల్లో సర్పంచులు చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఉపాధి కూలీలు ఉదయం 8 గంటలకే పనులకు వెళ్లాలని, తిరిగి 12 గంటల 30 నిమిషాలకు రావాల్సి ఉందన్నారు. వేసవి కాలంలో ఎండ,వేడి ఉన్నందున వడదెబ్బకు గురికాకుండా పలు జాగ్రత్తలు,సూచనలు పాటించాలన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కూసుకున్న ప్రభాకర్ రెడ్డి సర్వసభ్య సమావేశానికి హాజరుకానందున ఏమి తీర్మానాలు చేయలేదు . సమావేశాన్ని కూడా త్వరగా ముగించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సర్పంచులు ఆయా శాఖల అధికారులుపాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులు పరిశీలన

**ఆత్మకూర్ (ఎం), ఏప్రిల్ 20 (మనం న్యూస్):** మండలంలోని తుక్కపురం, కూర్చెళ్ల గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో గురువారం పరిశీలించారు. ఆయన కూలీలతో మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున్న కూలీలు ఉదయమే పనులకు రావాలని సూచించారు. అదేవిధంగా నీరు ఎక్కువ తీసుకోవాలని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ ఆశ కార్యకర్తల నుండి తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏపీవో రమేష్, యాది రెడ్డి, శ్రీశైలం,కార్యదర్శి హానిషా బేగం, ఎఫ్ ఏ ఎస్ యాదమ్మ, సతీష్ ఉన్నారు.

## నిద్రిస్తున్న మహిళల మెడలో నుంచి పుస్తెలతాడు అపహరణ

**వలిగొండ, ఏప్రిల్ 20 (మనం న్యూస్ ):** చిత్తాపురం గ్రామంలో నిద్రిస్తున్న మహిళ మెడలో నుంచి పుస్తెలతాడు దొంగిలించిన సంఘటన గురువారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. వెంకటాపురం గ్రామానికి చెందిన కొత్త అండాలు తల్లి గ్రామమైన చిత్తాపురం లో వేసవికాలం కావడంతో ఇంటిపై కుటుంబ సభ్యులతో కలిసి నిద్రిస్తున్న సమయంలో గురువారం తెల్లవారుజామున తన మెడల నుంచి పుస్తెలతాడు లాగుతుండగా నిద్రలో నుంచి లేచి చూసింది. గుర్తుతెలియని వ్యక్తి మూడున్నర తులాల పుస్తెలతాడు లాక్కొని పారిపోయాడని బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాద చేసింది. ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పండగలు స్నేహ భావాన్ని పెంచుతాయి



**త్రిపురారం, ఏప్రిల్ 20(మనం న్యూస్) :** పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పండుగల స్నేహ భావాన్ని పెంచుతాయని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మసీదు నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న రంజాన్ తోఫాను ముస్లిం సోదరులకు అందించిన అనంతరంతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న రంజాన్ తోఫాను ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ముస్లిం సోదరులకు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాతే అన్ని వర్గాలకు సమూచిత న్యాయం జరుగుతుందని ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని పండుగలు జరుపుకోవడం వల్ల స్నేహభావం పెరుగుతుందని అందరూ అన్నదమ్ముల వలె కలిసి ఉంటారని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో తాసిల్దార్ కేసి ప్రమీల స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి ఉపసర్పంచ్ పోతనబోయినన శ్రీనివాస్ నాయబ్ తాసిల్దార్ గాదె సైదులు,మండల గిర్దావరి గుండబోయిన సైదులు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు దస్తగిరి, జానీ, జంగిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి రంజాన్ తోఫా

**భువనగిరి, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తన సొంత నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా భువనగిరి పట్టణం మరియు మండలాలు, గ్రామాలలో నివసిస్తున్న నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా నిత్యావసర సరుకులు గల రంజాన్ కిట్లను గురువారం అందజేశారు. భువనగిరి పట్టణంలోని 21వ వార్డ్ లో ముస్లిం సోదరులకు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నక్కల చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు, కార్యదర్శి పబ్బతి హరికిషన్ గౌడ్, గుండెబోయిన సురేష్ యాదవ్, రహీం,సాదు ఉమా మహేశ్వర్, కంచనపల్లి నర్సింగ్ రావు, సబర్కర్ వెంకటేష్, వార్డ్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ

**నాగార్జునసాగర్ ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సాగర్ (నందికొండ) మునిసిపాలిటీ 2వ వార్డు లో జామే మజీద్ వద్ద ముస్లీం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో స్థానిక నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ పాల్గొని ఉపవాస దీక్ష విరమింపజేసి, ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేసారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకుడు కర్ణ బ్రహ్మ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మంద (బిన్ని )రఘువీర్, హాలియా మార్కెట్ వైస్ ఛైర్మన్ ఆడెపు రామలింగయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి కాటు కృష్ణ, కౌన్సిలర్ లు రమేష్ జీ, మంగ్త నాయక్, పట్టణ యూత్ అధ్యక్షుడు రాహుల్ యాదవ్, సీనియర్ నాయకుడు మొద్దుకూరి రాంబాబు, ఊర శ్రీను, బండి చిన్నకేశవులు,కడెలా వెంకటేశ్వర్లు,సుభాని, అర్షద్, షబ్బీర్, నజీర్ బాబా,హాజి,సర్వర్ అలి, పాల్గొన్నారు.



## విద్యార్థులకు బహుమతులు అందజేత

**మోత్కూర్, ఏప్రిల్ 20(మనం న్యూస్) :** ఏప్రిల్ 14 న మొదలైన అగ్నిమాపక వారోత్సవాలు గురువారం ముగిసిన సందర్భంగా . పలు పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన మరియు చిత్ర లేఖనం విభాగాల్లో పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమం లో వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు మోత్కూరు అగ్నిమాపక శాఖ కేంద్ర అధికారి టి.సాయి దీపక్ అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు

## రీడింగ్ రూములు ప్రారంభించడానికి చర్యలు

### – స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి




**భువనగిరి, ఏప్రిల్ 20 (మనం న్యూస్)** :జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి గురువారం నాడు భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని సింగన్నగూడెం పబ్లిక్ రీడింగ్ రూమ్ పనులను పరిశీలించారు. పెయింటింగ్, ఫినిషింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని, అలాగే జిల్లా గ్రంథాలయం సెక్రటరీతో మాట్లాడి పుస్తకాలను తెప్పించాలని, అన్ని రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తక మెటీరియల్ ఇక్కడ అందుబాటులో వుంచాలని, రీడింగ్ రూములు త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి అండాళును ఆదేశించారు.

# చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తాం

**–సకాలంలో రైతుల ఖాతాల్లో నగదు జమ – అన్నదాతల్లో భరోసా నింపుతున్న కేసీఆర్ సర్కార్**
**–దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్.**

**పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** గురువారం పిఏపల్లి మండలం కోదండపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....కేంద్రం నిర్లక్ష్యం కారణంగా రైతాంగం నష్టపోతున్నదని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించిందని అన్నారు. కొనుగోలు ప్రక్రియను చివరి గింజ వరకు కొనుగోలు చేసి సకాలంలో నగదు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుందని అన్నారు. అన్నదాతల్లో కేసీఆర్ సర్కార్ భరోసా నింపుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో రైతాంగలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.అన్నపూర్ణగా వర్ధిల్లాల్సిన తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కేంద్రం ధాన్యం కొనుగోళ్ళకు సహకరించకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తున్నదని అన్నారు.రైతు సంక్షేమమే లక్ష్యంగా వేల కోట్లను సకాలంలో చెల్లింపులు చేస్తున్నదని చెప్పారు. అన్నదాతలు రికార్డు స్థాయిలో ఈ సీజన్ లో వరి పంటను సాగు చేశారని అన్నారు.వ్యవసాయ,పౌర సరఫరా శాఖ అధికారుల అంచనా ప్రకారం చరిత్రలో ఇది వరకు ఎన్నడూ లేని విధంగా ఈ సీజన్ లో లక్షల ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేశారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 25వేల కోట్లతో ధాన్యం కొనుగోళ్లు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారులను అదేశించిందని అన్నారు.ఈ మేరకు 7వేలకు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ధాన్యోత్పత్తి అధికంగా ఉన్న గ్రామాలను గుర్తించి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్ళను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెలుగురి వలపు రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితానర్సింహా, తోటకురి పరమేష్,స్థానిక సర్పంచ్ మైనం రాణి,ఎంపీటీసీ మైనం సంధ్యజనయ్య, బొడ్డుపల్లి మహేందర్,కదరీ శ్రీనివాస్,ఎర్ర యాదగిరి,రమావత్ జగన్,రమావత్ చందు,లచ్చిరెడ్డి,పేర్వాల,శ్రీనివాస్,అచ్యుత్,అమరెందర్, తదితరులు పాల్గొన్నారు.



# కేజేఆర్ ట్రస్ట్ ఫౌండేషన్ ద్వారా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ

**హాలియా, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** ఈరోజు హాలియా మున్సిపాలిటీ పరిధిలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్ అధ్యక్షతన రంజాన్ తోఫా పేద ముస్లిం మహిళలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ₹రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కుందూరు జైవీర్ రెడ్డి₹ గారు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ...... నాగార్జునసాగర్ నియోజకవర్గ ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈరోజు కేజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో నేడు హాలియాలో పేద మహిళలకు రంజాన్ తోఫా పంపిణీ చేయడం చాలా సంతోషకరమని, అలాగే కుల మతాలకతీతంగా హిందూ– ముస్లిం అనే భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని, రంజాన్ పండుగను అందరూ సంతోషంగాతో జరుపుకోవాలని, ఈ కెసిఆర్ ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇచ్చిన మాట తప్పిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత12% రిజర్వేషన్ అమలు చేస్తామని ఆయన అన్నారు. అదేవిధంగా స్థానిక కౌన్సిలర్ గౌనీ సుధారాణి రాజ రమేష్ యాదవ్ మాట్లాడుతూ... జానా రెడ్డి గారి ఆరోగ్యం బాగుండాలని అదేవిధంగా రాబోయే రోజుల్లో ఉన్నతమైన పదవిని అధిరోహించాలని, ఆ కుటుంబానికి ఎల్లవేళలా ఆ అల్లా ఆశీస్సులు ఉండాలని, అదేవిధంగా ముస్లిం సోదరుల అందరూ ఆ అల్లాను ప్రార్థించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన



కార్యదర్శి కాకునూరినారాయణ గౌడ్, నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజ రమేష్ యాదవ్, హాలియా టౌన్ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, పొదిల కృష్ణ, నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షులు మజార్, మాజీ నియోజకవర్గ అధ్యక్షులు పవన్ యాదవ్, ఉపసర్పంచ్ పాంపాటి శ్రీనివాస్, శ్యామ్ సుందర్ రెడ్డి, రంగారెడ్డి, నామని సుధాకర్, బొంగరాల యేసురాజు, హనుమంతరావు, శ్రీనివాసచారి, సాజిత్, గౌస్, మహమ్మద్ అజ్జు, నవీన్, ప్రకాష్ రెడ్డి, శ్రీనివాస్, చింటూ, నవీన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండ..

**బీబీనగర్, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** అనారోగ్య బారిన పడిన నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుందని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గోరుకంటి బాలచందర్ అన్నారు. గ్రామానికి చెందిన వరికుప్పల పెద్ద జంగయ్య కుమార్తె శ్వేతకు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయమై కోమాలోకి వెళ్లింది. మానవతా దృక్పథంతో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి స్పందించి తన వంతు సహాయంగా కొంతమేర ఆసుపత్రి వైద్య ఖర్చులను అందజేశారు. అదేవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. లక్షా 38వేల 800 విలువైన చెక్కును గురువారం స్థానిక సర్పంచ్ గెగ్గలపల్లి మాధవిపురుషోత్తం రెడ్డి, ఎంపీటీసీ గోరుకంటి బాలచందర్ చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా తమ కుటుంబానికి అండగా నిలిచిన స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, మండల ప్రజాప్రతినిధులకు, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి జంగయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గెగ్గలపల్లి సంజీవరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగదేవి రాములు, పంచాయతి కార్యదర్శి జాకీర్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాం నరసింహ పాల్గొన్నారు.



# తేరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్షిప్ అభినందనీయం

**పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** గురువారం పిఏపల్లి మండలం అక్కంపల్లి ఆర్అండ్ఆర్ సెంటర్ ప్రాథమిక పాఠశాలలో తేరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తున్న స్కాలర్ షిప్స్ ను,డిజిటల్ క్లాస్ రూమ్ లను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....తేరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్ షిప్స్ అందించడం అభినదనియం అన్నారు.కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాలయాలలో విద్య అందించడం జరుగుతుంది అని అన్నారు.పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.విద్యార్థులు చదువులలో రాణించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగా లప్రతాప్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెలుగురి వల్లపు రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్,స్థానిక సర్పంచ్ శ్రీనివాసరెడ్డి,ఎంఇఓ రాములు,అర్వపల్లి నర్సింహ,తోటకురి పరమేష్,బొడ్డుపల్లి మహేందర్,ఎర్ర యాదగిరి,కర్ణయ్య,రంగా రెడ్డి, శ్రీను,జగన్,చందు,తదితరులు పాల్గొన్నారు.



# కొండమడుగులో కంటివెలుగు శిబిరం ప్రారంభం

**– పాల్గొన్న ఎంపీపీ సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ ప్రణీతాపింగల్ రెడ్డి.**

**బీబీనగర్, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామగ్రామాన ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి అన్నారు. గురువారం కొండమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డితో కలిసి ఎంపీపీ, జడ్పీటీసీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ శ్రీవాణి, సర్పంచ్ కడెం లతారాజేష్ బాబు, వైద్యాధికారి ఇందిర, ఉపసర్పంచ్ రంగ కృష్ణవేణిగోపాల్ గౌడ్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, మండల నాయకులు వాకిటి శ్రీలత చంద్రశేఖర్ రెడ్డి, పంజాల రమేష్ గౌడ్, చిన్నగల్ల అశోక్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.



# మాల్(గొడుకొండ్ల) మండల కేంద్రంగా ప్రకటించాలి: అఖిలపక్షం నాయకులు పూరే లక్ష్మణ్

**చింతపల్లి ఏప్రియల్ 20(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్(మాల్)ను మండల కేంద్రంగా ప్రకటించాలని అఖిలపక్షం జిల్లా నాయకులు పూరే లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్)లో విలేకర్లతో ఆయన మాట్లాడారు. నల్గొండలోని వీ.టి.నగర్ను మండల కేంద్రంగా ప్రకటించడం ద్వారా వ్యాపారస్థులకు, రైతులకు అన్నీ వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగాఉండే అవకాశం ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో గొడుకొండ్ల(వెంకటేశ్వరనగర్)ను పరిశీలించి మండల కేంద్రంగా ప్రకటించాలన్నారు. చింతపల్లికీ వెళ్లాలంటే 25 కీలోమీటర్ల దూరంలో ఉండటం ద్వారాఒక్కరోజు సమయం పట్టడం జరుగుతోందని....చింతపల్లి, మర్రిగూడ మండలల్లోని కొన్ని గ్రామాలను సేకరించిమండల కేంద్రంలో వీలినం చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. లేని పక్షంలో త్వరలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు.



# ఆర్థిక సహాయం అందజేసిన దైద రవీందర్

**నకిరేకల్, ఏప్రిల్ 20, (మనం న్యూస్):** నకిరేకల్ మండల కేంద్రంలో చీమలగడ్డలో మాజీ పద్మశాలి సంఘం సభ్యుడు దునుక సత్యనారాయణ వడదెబ్బకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి దహణసంస్కారాల నిమిత్తం ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ కేతేపల్లి మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ ఎండి యూసుఫ్ , దీకొండ ధనమ్మ , చెనగోని రాజశేఖర్ గౌడ్ , నర్సింగ్ మహేష్ , వంటెపాక సతీష్ , ధైద సురేష్ , చెరుపల్లి సైదులు , పశుపతి , పందిరి సతీష్ , నల్లగొండ మహేష్ , నల్లగొండ సాయి , పట్టేటి వెంకటేష్ మధు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శం

**– కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నోముల భగత్ గారు....**
**– సీఎం కేసీఆర్ గారికి కృతజ్ఞతలు తెలియజేసిన లబ్ధిదారులు**



**హాలియా, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** దేశంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ గారు అన్నారు.. హాలియా పట్టణం, విశ్రాంతి ఉద్యోగుల భవనంలో అనుముల మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 85 మంది కల్యాణలక్ష్మి షాది ముబారక్ లబ్దిదారులకు చెక్కులను ₹ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ గారు₹ పంపిణీ చేశారు.. ఈ సంధర్భంగా ₹ఎమ్మెల్యే₹ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో అండగా నిలుస్తుందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం తో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు.. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ₹కల్యాణలక్ష్మి, షాదీముబార్ దరఖాస్తులు చేసుకునేటప్పుడు ఏమైన ఇబ్బదులు అయినాయ అని లబ్ధిదారులకు అడిగి తెలుసున్నారు.అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో జడ్పి వైస్ ఛైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ ఆస్కాబ్ ఛైర్మన్ యడవెల్లి విజయందర్ రెడ్డి,హాలియా మన్సిపల్ ఛైర్మన్ వెంపాటి పార్వతమ్మ –శంకరయ్య, మార్కెట్ ఛైర్మన్ లు జవ్వాజి వెంకటేశ్వర్లు,మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు,పట్టణ ప్రధాన కార్యదర్శి దోరెపల్లి వెంకన్న, మండల ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు ఊర్లకొండ వెంకటయ్య, కౌన్సిలర్ లు ప్రసాద్ నాయక్, వెంకటయ్య, కో ఆప్షన్ నెంబర్ చాపల సైదులు, మార్కెట్ డైరెక్టర్ లు సురభి రాంబాబు, శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ బొమ్మిశెట్టి ఆంజనేయులు,పట్టణ యూత్ అధ్యక్షుడు సైదాచారి, జాగృతి మండల అధ్యక్షుడు రమణయ్య, సర్పంచ్ లు ధర్మారెడ్డి, వెంకట్ రాంరెడ్డి, రాములు, కిరణ్ కుమార్, బిర్లకంటి శ్రీను,మండల బీఆర్ఎస్వీ అధ్యక్షుడు భాను ప్రకాష్, ఎంపీటీసీ రమేష్,బందిలి సైదులు, జిక్కల ప్రసాద్,జానకిరాములు, మాజీ సర్పంచ్ మారయ్య, చేపల వెంకన్న,తహసీల్దార్, మన్సిపల్ కమిషనర్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్‌పై శిక్షణ

**– సీపీఆర్ చేసి అవగాహన కల్పించిన ఎమ్మెల్యే భగత్‌కుమార్**

**హాలియా, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :**
హలియా పట్టణం, విశ్రాంతి ఉద్యోగుల భవనంలో సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్న ₹నాగార్జున సాగర్ శాసనసభ్యులు భగత్ కుమార్ గారు‘ మన శరీరంలో అన్ని భాగాలకు విశ్రాంతి ఉంటుంది కానీ, గుండెకు మాత్రం ఉండదు. మనం నిద్రిస్తున్నా కూడా మన గుండె పని చేస్తూ ఉంటుంది.‘ ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రాష్ట్ర వ్యాప్తంగా సీపీఆర్ పై అవగాహన కల్పించాలని, శిక్షణ ఇప్పించాలని నిర్ణయించారు.‘ సడెన్ కార్డియాక్ అరెస్ట్, హార్ట్ అటాక్ రెండూ ఒకటే అని చాలా మంది అనుకుంటారు. కాని వైద్యనిపుణులు చెబుతున్న దాని ప్రకారం, అవి రెండూ వేర్వేరు.‘ సడెన్ కార్డియాక్ అరెస్ట్.. అంటే అనుకోని ప్రమాదాలు, దుర్ఘటనలు జరిగినప్పుడు మనిషి సైక్లాజికల్ షాక్‌కి గురవుతాడు. ఈ సమయంలో హృదయ స్పందనలో తేడా వస్తుంది. గుండెలయ తప్పి ఆగిపోతుంది.‘ ఈ సమయంలో మనిషి స్పందించడు, శ్వాస ఆగిపోతుంది. ఆ సమయంలో గుండె కొట్టుకునేలా ఛాతి మీద పదే పదే ఒత్తిడి చేయడం, నోటి ద్వారా కృత్రిమ శ్వాసను అందించడం వల్ల గుండె మరియు ఊపిరితిత్తులు తిరిగి పని చేస్తాయి. ‘ ఇంత చేసినా కొన్ని సార్లు గుండె స్పందించదు ఆ సమయంలో ఆటోమేటిక్ ఎక్స్ టర్నల్ డెఫిబ్రిలేటర్స్ (ఏఈడీ) అనే వైద్య పరికరం ద్వారా ఛాతి నుంచి గుండెకు స్వల్ప మోతాదులో ఎలక్ట్రిక్ షాక్ ఇవ్వడం ద్వారా గుండె తిరిగి పని చేసేలా చేయడం సాధ్యమవుతుంది.‘సిపిఆర్ తెలిసిన వారు ఉంటే సీపీఆర్ చేసి వారి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుంది. ప్రాణాపాయంలో ఉన్న వారికి సీపీఆర్ చేసేందుకు చదువు అవసరం లేదు. మెడికల్ పరిజ్ఞానం అవసరం లేదు. వయస్సుతో సంబంధం లేదు. ఎవ్వరైనా సిపిఆర్ చేసి ప్రాణాన్ని కాపాడవచ్చు. దీని మీద సమాజంలో అవగాహన లేదు. ఎవరూ దృష్టి సారించడం



లేదు. ఇది కూడా ప్రాథమిక చికిత్సలో భాగమే. జడ్పి వైస్ ఛైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ ఆస్కాబ్ ఛైర్మన్ యాడవెల్లి విజయందర్ రెడ్డి,హాలియా మన్సిపల్ ఛైర్మన్ వెంపాటి పార్వతమ్మ –శంకరయ్య, మార్కెట్ ఛైర్మన్ లు జవ్వాజి వెంకటేశ్వర్లు,మార్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు,పట్టణ ప్రధాన కార్యదర్శి దోరెపల్లి వెంకన్న, మండల ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు ఊర్లకొండ వెంకటయ్య, కౌన్సిలర్ లు ప్రసాద్ నాయక్, వెంకటయ్య, మార్కెట్ డైరెక్టర్ లు సురభి రాంబాబు, శ్రీనివాస్ రెడ్డి,ఎంపీటీసీ రమేష్, 10 వ వార్డు ఇంచార్జి బందిలి సైదులు, పీఏసీఎస్ డైరెక్టర్ బొమ్మిశెట్టి ఆంజనేయులు,పట్టణ యూత్ అధ్యక్షుడు సైదాచారి, జాగృతి మండల అధ్యక్షుడు రమణయ్య,సర్పంచ్ లు ధర్మారెడ్డి, వెంకట్ రాంరెడ్డి, రాములు, కిరణ్ కుమార్,బిర్లకంటి శ్రీను,మండల బీఆర్ఎస్వీఅధ్యక్షుడు భాను ప్రకాష్, జింకల ప్రసాద్,జానకిరాములు, మాజీ సర్పంచ్ మారయ్య, చేపల వెంకన్న,తహసీల్దార్, మన్సిపల్ కమిషనర్,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్సై బాలకృష్ణ**

**చింతపల్లి ఏప్రియల్ 20(మనం న్యూస్):** చింతపల్లి మండలంలోని నసర్లపల్లి వాగు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను చింతపల్లి ఎస్సై బాలకృష్ణ గురువారం పట్టుకున్నారు. ఈ మేరకు వాటిపై కేసువోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. గ్రామం లో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా అక్రమాలకుపాల్పడితే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటుమని హెచ్చరించారు.



# ముస్లింలకు కెసిఆర్ రంజాన్ తోఫా



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** పైలాన్ కాలనీలోని అర్బీ స్కూల్లో ముస్లిం సోదర కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అందజేస్తున్న రంజాన్ పండుగ దుస్తులను గురువారం టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు.పైలాన్ కాలనీలో 40 మందికి హిల్ కాలనీలో 30 మందికి పంపిణీ చేశారు.

# కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని అమ్మి రైతులు మద్దతు ధర పొందాలి

**– సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి**



**మోత్కూర్, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో గురువారం రైతు సేవా సహకార సంఘం సమావేశం జరిగింది ఈ సందర్భంగా. సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి విలేకరుల సమావేశములో మాట్లాడుతూ....రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామన మోత్కూర్ (ఏఎంసీ) దత్తప్పగూడెం అనాజిపురం పొడిచేడు ఖప్రాయపల్లి, రహీం ఖాన్ పేట గ్రామాలలో నేడు ప్రారంభిస్తున్నామని , తెలంగాణ ప్రభుత్వము అందింబు వరి ధాన్యము కొనుగోలు 'ఏ'గేడ్ ధర రు. 2060/– 'బి' గ్రేడ్ ధర రు. 2040/–మద్దతు ధర రూపాయలకు వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, మరియు రైతులు తాము పండించిన వరి ధాన్యమునును శుభ్రపరిచి సంఘ కొనుగోలు కేంద్రాలలో అమ్మకం జరిపి మద్దతు ధర పొందగలరని రైతులందరు ఇట్టి అవకాశమును వినియోగించుకోవాలని కోరడం జరిగింది. ఇట్టి సమావేశములో మార్కెట్ కంటి చైర్మన్ కొనతం యాకుబ్ రెడ్డి మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కొండ సోంమ్మలు, 'డైరెక్టర్ గుర్రం లక్ష్మీ నరసింహ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పొన్నబోయి రమేష్ , మాజి ఎంపీటీసీ పాముునిగుళ్ళ విష్ణు మరియు సంఘ కార్యదర్శి కొనతం వరలక్ష్మి పాల్గొన్నారు.

# పద్మశాలి నూతన కమిటీని సన్మానించిన పద్మశాలి సంఘం నాయకులు

**మోత్కూర్, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** మోత్కూరు పట్టణ పద్మశాలి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా ఎన్నికైన వర్కింగ్ ప్రెసిడెంట్ కూరపాటి రాములు ఉపాధ్యక్షులుగా పసునూరి యాదయ్య ప్రచార కార్యదర్శిగా జల్ది సత్యనారాయణ డైరెక్టర్లుగా తాటి కర్ణాకర్ ఎల్ల వెంకటేశం మహేశ్వరం నాగరాజు పసునూరి లక్ష్మి రవ్వ రమణ ను గురువారం పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో స్ఫూర్తి చైర్మన్ మంచే గోవర్ధన్ చేనేత సహకార సంఘం కార్యదర్శి గంగుల నరసయ్య జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి పోచం సోమయ్య పులిపాటి రమేష్ రేగోటి యాదగిరి పోచం నరసయ్య బిరుదు శ్రీను పసునూరి రమేష్ కూరపాటి జయమ్మ తదితరులు పాల్గొన్నారు



# పేద ముస్లింలకు 13 లక్షల రూపాయల వ్యయంతో తోపా నిర్వహించిన గఫూర్ మేస్త్రి సేవలు అభినందనీయం

## – కోదాడ ప్రాంతానికి గఫూర్ మేస్త్రి సేవా కార్యక్రమాలు అభినందనీయం – ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :**
కోదాడ పురపాలక సంఘం పరిధిలోని శ్రీరంగాపురం ఏఆర్ఏఆర్ ఫంక్షన్ హాల్ నందు ఉపవాస దీక్షలు చేపడుతున్న ముస్లిం సోదరులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గఫూర్ మేస్త్రి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా మత గురువులకు, ఇమాములకు,మదర్సాలకు, నిరుపేద ముస్లిం మహిళలకు, వికలాంగులకు 13 లక్షల రూపాయల వ్యయంతో రంజాన్ తోఫా (నిత్యవసర వస్తువుల) పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్,ఎమ్మార్వో శ్రీనివాస శర్మ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ గఫూర్ మేస్త్రి చేసే సేవలు ఎప్పటికీ మరువ లేనివని,అతను వృత్తిరీత్యా మెకానిక్ ఫొండ్రీ స్థాపించి రోజుకి 18 గంటలు కష్టపడి సంపాదించిన డబ్బులలో కొంత నిరుపేదలకు కేటాయించడం అభినందనీయమని అన్నారు.తన సొంత గ్రామమైన చిమిర్యాల గ్రామంలో ఉన్న మహిళలందరికీ దసరా చీరలు పంపిణీ కార్యక్రమం,హార్దిక స్తోమత లేక అనారోగ్యం పాలైన వందల మందికి తాను సాహాయసహాకారాలు అందించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. కరోనా సమయంలో తాను చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఇప్పుడు పేద ముస్లింలకు రంజాన్ కానుకగా అందించడం అభినందనీయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పైడిమర్రి సత్యబాబు,బిఆర్ఎస్ నాయకులు వెంపటి మధుసూదన్,గంట సత్యనారాయణ,బిఆర్ఎస్ పార్టీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నయీమ్,కో-ఆప్షన్ సభ్యులు డాక్టర్ బ్రహ్మం,సాదిక్ ఖాన్,అఫ్జల్,మజార్,ముస్లిం మత పెద్దలు మౌలానా,యూసుఫ్ ,బిఆర్ఎస్ నాయకులు,పట్టణ పుర ప్రముఖులు,నాయకులు పాల్గొన్నారు.

# కంటివెలుగు శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## – జిల్లా వైద్యాధికారి డా. కోటాచలం



**గరిడేపల్లి,ఏప్రిల్20,మనంన్యూస్):**
రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కంటివెలుగు శిభిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి డా. కోటాచలం అన్నారు. మండల పరిధిలోని కట్టవారిగూడెం గ్రామంలో చేపట్టిన కంటివెలుగు శిభిరాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతిఒక్కరూ కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వేసవికాలంలో దృష్ట్యా ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వలన గ్రామగ్రామాన వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి, ఉపాధిహామీ కూలీలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకుంటూ వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపీణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీసాల అపర్ణ, కంటివెలుగు డాక్టర్, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, గ్రామకార్యదర్శి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ కార్యాలయంలో మోటర్ వాహనాల వేలం

## – రూ. 7,21,216 ల ఆదాయం



**హుజూర్‌నగర్,ఏప్రిల్20,మనంన్యూస్:**
హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సారా, నల్లబెల్లం తరలిస్తున్న 30వాహనాలను సీజ్ చేయగా గురువారం జిల్లా ఎక్సైజ్ అధికారి కే. అనిత ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయంలో బహిరంగ వేలం వేశారు. ఈ బహిరంగ వేలంలో 30మోటర్ వాహనాలకు గాను రూ. 2,21,500లు నిర్ణయించగా వేలంలో అధిక మంతి పాల్గొనగా ఇట్టి వాహనాలకు రూ. 7,21,216లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. వీటిలో రూ. 1,10,016లు జిఎస్టీ రూపంలో పోగా మిగిలి రూ. 6,11,200లు ఆదాయం వచ్చినట్లు ఎక్సైజ్ జిల్లా అధికారి అనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ నాగార్జున్‌రెడ్డి, డిటీఎఫ్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ వెంకన్న, సతీష్‌రెడ్డి, దివ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**పెన్‌పహాడ్, ఏప్రిల్20(మనం న్యూస్):**
నారాచంద్రాబాబు నాయకుడు గారి 73వ పుట్టిన రోజు సందర్భంగా పెన్‌పహాడ్ మండల పార్టీ అధ్యక్షులు శెట్టిపల్లి సైదులు,ప్రధాన కార్యదర్శి రాయిరాల వంశీ, ఉపాధ్యక్షులు షేక్ ఆలీసాబ మండల పార్టీ తెలుగు యువత అధ్యక్షులు ఇంజమురి శ్రీనివాసు, సెనగాని మల్లయ్య, కనకయ్య, ఉప్పల సోమనర్సయ్య, పుట్ట సైదులు, గోపయ్య, గోవిందు, రామస్వామి, జానయ్య, పెంటయ్య, హుస్సేన్, రాఘవయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**తిరుమలగిరి, ఏప్రిల్20(మనం న్యూస్):** మండలంలోని తాటిపాముల గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు తమ ధాన్యాన్ని శుభ్రపరుచుకొని ప్రభుత్వ నిబంధన ప్రకారం కేంద్రానికి తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు ఏ గ్రేడ్ రూ.2060/-, బి గ్రేడ్ రూ. 2040/-లు పొందాలని చెప్పారు. రైతులు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చేటప్పుడు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ నిర్వాహకులు అందజేయాలని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ నెమ్మరుగొమ్ముల స్నేహలత, సర్పంచ్ ఎర్ర ఎంపీటీసీ కొర్ర ప్రవీణ్, మండల రైతుబంధు కోఆర్డినేటర్ మూల అశోక్‌రెడ్డి, తహసిల్దార్ రమణారెడ్డి, ఏపీఎం సైదయ్య, సీసీ విజయలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## హిందు ముస్లింల ఐక్యతకు సూర్యాపేట నిదర్శనం



**సూర్యాపేట, ఏప్రిల్20(మనం న్యూస్):** సూర్యాపేట పట్టణం హిందూ ముస్లింల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందని 45వ వార్డు కౌన్సలర్ గండూరి పావనికృపాకర్, తెలంగాణ రాష్ట్ర నాయకులు సయ్యద్ సలీం అన్నారు. సూర్యాపేట పట్టణంలో విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సారధ్యంలో అన్ని మతాల పండుగలను ప్రజలు చాలా సంతోషంగా కలిసిమెలిసి జరుపుకుంటున్నారని ఐక్యమత్యంతో సోదరభావంతో కలిసిమెలిసి జీవించడం ఇక్కడి ప్రజల జీవన విధానమని అన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి పాలనలో సూర్యాపేట పట్టణం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. తన స్వంత ఖర్చులతో ముస్లింలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నూకల వెంకట్‌రెడ్డి, వాంకుడోతు వెంకన్న, నాగేశ్వర్‌రావు, గిరి, వెంకటరామిరెడ్డి, రంగారెడ్డి, లక్ష్మారెడ్డి, కిరణ్, ఇస్మాయిల్, విద్యాసాగర్, లక్ష్మయ్య, సతీష్, శ్రీనివాస్, ఫణి, బిక్షం, వెంకటేష్, గుప్త, సాలయ్య, బిక్షం, వెంకటేష్, కళ్యాణ్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ లక్ష్మమ్మకు సన్మానం



**హుజూర్‌నగర్,ఏప్రిల్4,మనంన్యూస్:** హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ మాతృమూర్తి దొంతగాని లక్ష్మమ్మను గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ఘనంగా శాలువ గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, మహిళ అద్యక్షురాలు గూడెపు దీప, అనిత, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధూళిపాల శ్రీనివాస్, గుండు రాంబాబు, జనిగల శ్రీనివాస్, చేపూరి నర్సింహ చారి, దేనుమకొండ రామరాజు, కోటేశ్వర్‌రావు, రామారావు, సురేష్, శేఖర్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**సూర్యాపేట ఏప్రిల్ 20 మనం ప్రతినిధి:** ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లాలో ప్రారంభమై వారం రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు రైతుల ధాన్యాన్ని కాంటా వేయలేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ముురుగుండ్ల లక్ష్మయ్య విమర్శించారు. గురువారం తిరుమలగిరి, సూర్యాపేట మండలాల పరిధిలోని ఐకేపి కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... అన్నదాతలు తెచ్చిన ధాన్యం కొనుగోలు చేయకుండా జిల్లా అధికారులు అలసత్వం వహిస్తున్నారని, ప్రభుత్వం ఒక పక్క రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని చెబుతుంటే జిల్లాలో మాత్రం ఎక్కడకూడా కొనుగోలు చేసిన పాపాన పోలేదని, దీంతో రాసుల వద్దే అన్నదాతలు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం సంభవిస్తే తెచ్చిన వరి ధాన్యం తడిసి ముద్ద అవుతుందని, దీంతో అన్నదాత తీవ్రంగా నష్టపోతాడని, దీనిని గుర్తుంచుకుని అధికారులు వెంటనే కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని



డిమాండ్ చేశారు. కనీసం వేసవి కాలం కావడంతో కేంద్రాల వద్ద టెంట్లు త్రాగునీరు ఏర్పాటు చేయలేదని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఏక కాలంలో రైతులకు రుణమాఫీ చేయాలన్నారు.

# బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు..

**ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు...... బీఎస్పీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లుట్ల శ్రీనివాస్**

**కోదాడ, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :**
హిందూ, ముస్లింల ఐకమత్యానికి, సోదర భావానికి పవిత్ర రంజాన్ మాస ఇఫ్తార్ విందులు పుణ్య కార్యాలని బీఎస్పీ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్ లో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఇతర పార్టీలకు చెందిన నాయకులు కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి, ఎర్నేని బాబు, పారా సీతయ్యలతో కలిసి ముస్లిం సోదరులతో హిందూ, క్రిస్టియన్ ల మత పెద్దలతో సర్వమత ప్రార్థనలు జరిపి అనంతరం ఇఫ్తార్ విందును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భిన్న మతాల ఐక్యతకు భారతదేశం గొప్పతనం అన్నారు. ఇఫ్తార్ విందులు హిందూ ముస్లింల మధ్య మతసామరస్యాన్ని పెంచుతాయని పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షకులకు అన్నదానం చేయడం పుణ్యకార్యమన్నారు.అనంతరం హిందూ, ముస్లిం భాయి భాయి అంటూ చేతులెత్తి ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ రాపోలు భాస్కర్, మైనార్టీ



నాయకులు అల్తాఫ్ హుస్సేన్, షేక్ నయీమ్, పట్టణ ప్రముఖ వేద పండితులువిష్ణు బోట్ల హరిప్రసాద్ శర్మ, సైమన్ పాస్టర్, బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ కొండ భీమయ్య గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు పిడమర్తి దశరథ,జిల్లా అధ్యక్షులు మల్లేష్, ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు పంది తిరపయ్య, బాగ్దాద్, నాయకులు బరిగెల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు బ్రహ్మరథం: ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**....దేశ రాజకీయాల్లో బలమైన శక్తిగా బీఆర్ఎస్ ....కార్యకర్తలకు అండగా బీమా వర్తింపు**

**చింతపల్లి ఏప్రియల్ 20(మనం న్యూస్):** సీఎం కేసీఆర్ ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం ద్వార ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. దేవరకొండ క్యాంపు కార్యాలయంలో కొమండమల్లేపల్లి మండలం కొర్రోని తండాకు చెందిన 50 మంది వ్యక్తులు గురువారం ఎమ్మెల్యే సమక్షంలో గులాభి తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ........రాష్ట్రంలోని అన్నీ వర్గాల ప్రజల సంక్షేమం కోసం పథకాలు ప్రవేశ పెట్టి దేశ చరిత్రలో అగ్రగామిగా నిలిచారన్నారు. 80 సంవత్సరాల కాలంలో జరగని అభివృద్ధి కేవలం 9 సంవత్సరాల కాల వ్యవధిలో తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణగా ముందుకు వెళ్తూ అభివృద్ధి విషయంలో దేశంలోనే మొదటిస్థానంలో నిల్వడం జరిగిందన్నారు. ప్రతి పక్షనాయకులు చేస్తున్న ఆరోపణలు కార్యకర్తలు తిప్పికొడుతూ..సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను



అర్హులందరికీ చేరేందకు తగిన కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దాస్సు, రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగా రెడ్డి, రమావత్ తులసిరాం, లాలునాయ క్, బొడ్డుపల్లి కృష్ణ, కొర్రా భీమా నాయక్, శంకర్‌నాయక్, హరికృష్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**హుజూర్‌నగర్,ఏప్రిల్20,మనంన్యూస్:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలోని ఉస్మానియా మసీద్‌లో ముస్లీం సోదరులకు జనసేన పార్టీ నియోజకవర్గ కార్యనిర్వహకులు సరికొప్పుల నాగేశ్వర్‌రావు ఆద్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మతసామరస్యానికి ప్రతికగా జరుపుకునే రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటున్న ముస్లీం సోదరులందరికి జనసేన తరుపున ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. శాంతియుతంగా రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హసన్‌మీయా, అందే శ్రీను, పిల్లుట్ల రమేష్, శ్రీకాంత్, రాంబాబు, మస్తాన్, జానీ, ముస్తఫా,మహేష్,నరేష్, సాయిరాం, ముస్లీం మతపెద్ద ముఫ్తీమహమ్మద్ గౌసుద్దిన్, ఎస్‌కే.



సైదా, ఎస్‌డీ రఫీ, అజీజ్‌పాషా, షఫీ, ఎస్‌కే. బాజీఉల్లా, పాల్గొన్నారు.

# మస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



**పెన్‌పహాడ్, ఏప్రిల్20(మనం న్యూస్):** బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో ముస్లింలకు మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత దక్కిందని ఎంపీపీ నెమ్మది బిక్షం, జడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆనంతారం గ్రామంలో ముస్లింలకు రంజాన్ సందర్బంగా రంజాన్ తోఫాను అందజేశారు. ఈసందర్బంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లింల ఆర్థికంగా ఉండగా ఉంటుందన్నారు. శాంతియుత వాతావరణంలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగేందర్, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరందములు, సింగిల్ విండో ఛైర్మన్ నాతల జానకిరాంరెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ మస్తాన్, దంతాల వెంకటేశ్వర్లు, పొదిల నాగార్జున, షేక్ షరీప్, చందర్, అజీద్, షేక్ నాగిన్, మాదార్, శ్రీనివాస్, షపి, శబుద్దీన్, విజయ్, సలీమ్ పాల్గొన్నారు.

# భట్టుగూడెంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో క్షుద్రపూజల కలకలం

**బీబీనగర్, ఏప్రిల్ 20**

**(మనం న్యూస్) :**



మండలంలోని భట్టుగూడెం గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు క్షుద్రపూజలు నిర్వహించారు. రోజూలాగే ఉదయం ఉపాధ్యాయులు పాఠశాలకు చేరుకునేసరికి ఆఫీస్ గుమ్మాల ముందు పసుపు, కుంకుమ, కోడిగుడ్లు, బియ్యం, నిమ్మకాయలు, ఉప్పు, నాణేలు చల్లి ఉండటంతో భయాందోళనకు గురయ్యారు. దీంతో ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు, పోలీసులకు సమాచారం అందించారు. గురువారం అమావాస్య కావడంతో దుండగులు క్షుద్ర పూజలు నిర్వహించినట్లు గ్రామస్తులు అనుమానిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్సై గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే ఇలాంటి పనులు చేసే వారికి అడ్డుకట్ట వేయొచ్చని సూచించారు. అదే విధంగా ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలి: పడకంటి కృష్ణ



**చింతపల్లి ఏప్రియల్ 20 (మనం న్యూస్):** చింతపల్లి మండలం పోలేపల్లిరాంనగర్ గ్రామశివారు నుంచి రంగారెడ్డిజిల్లా లో నిర్మించిన ఫ్యాక్టరీకి అక్రమంగా కోళ్ల కళేబరాలను తరలిస్తున్న కంపనీ యజమాన్యంపై చర్యలు తీసుకో వాలని రైతు పడకంటి కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం కంపనీ వారు కోళ్ల కళేబరాలు, ఇతర కుల్లిన పదర్థాలను తరలించడం ద్వారా సమీపంలోని రైతులు రోగాల భారిన పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై పోలీసులకు, రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయిందన్నారు. రంగారెడ్డి జిల్లా అప్పారెడ్డిలో కంపనీ నిర్మించడం వల్ల మాడ్గుల్ పోలీసులు పట్టించుకోకుండా పోవడం ద్వారా పోలేపల్లిరాంనగర్ గ్రామ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**హుజూర్‌నగర్,ఏప్రిల్20,మనంన్యూస్ః** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక ప్రజాభవన్‌లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేకుకట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..... తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో కీలక ప్రాత పోషించిన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నియోజకవర్గ కోఆర్డినేటర్ మండవ వెంక టేశ్వర్లు, టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి మీసాల సైదులు, గరిడేపల్లి మండల పార్టీ కన్వీనర్ కీసరి నాగయ్య, పాలకీడు మండల కన్వీనర్ పొదిల అమరయ్య, నాయకులు చల్లా వంశీ, మేకల రామారావు, వెంకట్‌రెడ్డి, నర్సింహరావు, నాగయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు. గరిడేపల్లిలో.... తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మండవ వెంకటేశ్వర్లు కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కీసరి నాగయ్య, పాలకీడు మండల కన్వీనర్ పొదిల అమరయ్య, వెంకట్‌రెడ్డి, మత్స్యశాఖ డైరెక్టర్ మేడారపు సైదులు, మస్తాన్, రామకృష్ణ, నాగయ్య, రాంబాబు, సుధాకర్, అంజయ్య, వంశీ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ స్థాయిలో అత్యధిక ఫలితాలు సాధిస్తున్న మహాత్మ జ్యోతిబాపూలే



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 20 (మనం న్యూస్) :** మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ డిగ్రీ ఫలితాలను 19వ తేదీ సాయంత్రం విడుదల చేయగా ఆ ఫలితాలలో వివిధ గ్రూపులకు చెందిన మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు నల్లగొండ జిల్లాలోని డిగ్రీ కళాశాలలో మొదటి స్థానంలో నిలిచారని , మహాత్మ జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ తెలిపారు. ఎంపీసీ 8.16 ఉదయ్, ఎంపీసీఎస్ 9.04 సచిన్, సెకండ్ ర్యాంక్ లో నిలిచారు. బీ జెడ్ సి 8.72 కిషోర్, 8.72 సిహెచ్ రఘు, బి జెడ్ జి 8.72 మనోహర్ 8.72 జి సందీప్, బీకాం సి ఏ, పి తరుణ్ 9.52 కాలేజ్ టాపర్ కామర్స్, బి. ఎ; టి యశ్వంత్ 8.92 మంచిర్యాంకు సంపాదించారని డిగ్రీ కళాశాల ఏటీపీ చంద్రశేఖర్ సంతోషం వ్యక్తం చేశారు. నాతోపాటు కలిసి కష్టపడి విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి కాలేజ్ టాపర్గా జిల్లా స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**తిరుమలగిరి ఏప్రిల్ 20 మనం న్యూస్ః** రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ..... కులమతాలకు అతీతంగా అందరు కలిసి సోదరభావంతో మెలగాలని, ఒకరి మతాన్ని ఒకరు గౌరవించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు కందుకురి అంబేద్కర్, మసీద్ అధ్యక్షుడు మహ్మద్ ఖలీల్, మండల మైనార్టీ చైర్మన్ మహ్మద్ హఫీజ్, గుండెపురి ఎంపిటిసి ధరావత్ జమ్మిలాల్, కౌన్సిలర్ భాస్కర్, నాయకులు వీరేష్, యాదగిరి, రాకేష్, రఫీ, రషీద్, ఉపేందర్, కళ్యాణ్, యశ్వంత్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో కొనసాగుతున్న ఐకేపీ వీవోల నిరవధిక సమ్మె

### ....ఉద్యోగ భద్రత కలింపంచాలని ఆందోళన



**చింతపల్లి ఏప్రియల్ 20(మనం న్యూస్):** చింతపల్లి మండల కేంద్రంలో ఐకేపీ వీవోల చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాల్గవ రోజుకు చేరింది. ఈ మేరకు మండల పరిషత్ కార్యలయం ముందు వీవోల పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. మండలంలోని వీవోలందరికి కనీస వేతనం రూ.26000 పెంచి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా చాలిచాలి జీతంతోపని చేస్తున్న వీవోలను గుర్తించి సీసీలుగా మర్చాలన్నారు. మహిళ సంఘాలు తీవ్ర వత్తిడి పెట్టడం ద్వారా పని చేయలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమకు తగ్గిన ఫలితం ఉంటే పని చేయడానికి వీవోలు సిద్ధంగాఉన్నామని విలేకర్లతో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జే.శంకరమ్మ, సందపట్ల విజయ, ఎస్.మేఘమాల, కవిత,బేబీ, శ్రీలత, పావని, అశ్విని, జంగయ్య, శ్రీనివాస్, సరస్వతీ, ధనలక్ష్మీ, నిర్మల, సులోచన, సరిత పాల్గొన్నారు.

# ఘనంగా సకినల రవి జన్మదిన వేడుకలు



**నకిరేకల్, ఏప్రిల్ 20,(మనం న్యూస్):** నకిరేకల్ మండల కేంద్రం లో బీఆర్ఎస్ పార్టీ జిల్ల నాయకులు, బిసి సంఘం నేత, నకిరేకల్ పట్టణానికి చెందిన సకినాల రవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో నకిరేకల్ మండల బీఆర్ఎస్ నాయకులు, బిసి సంఘం నాయకులు మరియు పట్టణ ప్రజా,ప్రతినిధులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళ టీచర్‌ను లైంగికంగా వేధించిన వ్యక్తిపై కేసు నమోదు

**హుజూర్‌నగర్,ఏప్రిల్20,మనంన్యూస్ః** పట్టణానికి చెందిన తేజవత్ సైదులునాయక్ గత కొన్ని రోజులుగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్‌ను లైంగికంగా వేధిస్తున్నట్లు ఫిర్యాదు రావడంతో గురువారం సైదులునాయక్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ కట్టా వెంకట్‌రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సమాచార హక్కు చట్టం ద్వారా మహిళ ఉపాధ్యాయురాలు అర్హతలకు సంబంధించిన వివరాలు సేకరించి వాటిని అడ్డంపెట్టుకుని లైంగికంగా వేధిస్తూ తన కొరిక తీర్చాలని లేకపోతే నీవు ఎవరెవరితో తిరుగుతున్నావో నీ భర్తకు చెప్పుతానని బెదిరిస్తున్నట్లు బాధితురాలు ఇచ్చిన పిర్యాదు మేరకు సైదులునాయక్‌పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

# ఎస్‌బీ ఫైనాన్స్‌లో లోన్లు ఇప్పిస్తామని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**హుజూర్‌నగర్,ఏప్రిల్20,మనంన్యూస్ః** ఎస్‌బీ ఫైనాన్స్ ఎంఎస్ఎంఈ లోన్లు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. గురువారం ఎస్ఐ వెంకట్‌రెడ్డి కేసు వివరాలు తెలుపుతూ దేవరకొండకు చెందిన గంపల సుజన్‌కుమార్ అనే వ్యక్తి రంగారెడ్డి జిల్లా ఎస్‌బీ ఫైనాన్స్ బ్యాంక్‌లో పనిచేస్తున్నాను అని చెప్పి తక్కువ వడ్డీకే లోన్లు ఇప్పిస్తామని సుమారు 50 నుండి 60మంది వ్యక్తుల నుండి రూ. 80వేలు వసూలు చేసి లోన్లు ఇప్పించకుండా సంబంధిత వ్యక్తులకు పొంతనలేనే సమాధానాలు చెప్పడంతో అనుమాన వచ్చిన రొట్టేముక్కల అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుజన్‌కుమార్‌పై కేసు నమోదు చేశామన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహా ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక



**ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 20 (మనం న్యూస్):** ఆత్మకూరు(ఎం)మండలంలో గురువారం శ్రీ లక్ష్మీనరసింహా ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక నిర్వహించారు. మేడే వస్తున సందర్భంగా యూనియన్ సభ్యులందరు సమావేశం ఏర్పాటు చేసుకొని సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా గడ్డం గణేష్, ఉపాధ్యక్షులుగా దంతూరి గణేష్, కార్యదర్శి గట్టు శేఖర్, కోశాధికారి పంజాల కాశీనాథ్, సహాయ కార్యదర్శి కోల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.